ఈ–పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం 07 సెప్టెంబర్ 2026

## సీఎం దిష్టిబొమ్మ దహన్‌తో గులాబీ గరం.. అంబర్‌పేట్‌లో రచ్చ రచ్చ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 7:**



అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటోందంటూ గులాబీ లీడర్లు భగ్గుమన్నారు. అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచన మేరకు అంబర్‌పేట్ చౌరస్తా నడిబొడ్డున సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లీడర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సర్కార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ గులాబీ నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ యాదవ్, నరసింహారెడ్డి, లింగారావు, శ్రీరాములు ముదిరాజ్, మేడి ప్రసాద్, చంద్రమోహన్, సురేష్ గౌడ్, మిరియాల రవీందర్, రమేష్ నాయక్, బాలరాజు, కిషోర్, కంచ మహేష్, ఇబ్రహీం, అన్వర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



స్పీకర్‌కు అవమానం.. సభలో కన్నీళ్లు!

2 లో



బ్లాక్ టీషర్ట్‌కే ఇంత బీభత్సమా?

2 లో



ఫ్రాన్స్‌తో దోస్తీ.. మరింత దిల్‌సే!

2 లో



చనిపోయాడనుకున్న కొడుకు.. జైల్లో సజీవంగా ప్రత్యక్షం!

3 లో



- నల్ల టీషర్టులతో నానా రచ్చ.. పోలీసులతో బీఆర్ఎస్ పంచాయితీ!
- అసెంబ్లీ తొలిరోజే సీన్ రివర్స్.. గులాబీ బ్యాచ్‌కు పోలీసుల బ్రేక్!
- కేటీఆర్--హరీశ్‌రావు అరెస్ట్..
- గులాబీ దండు గేట్ దాటే యత్నం.. ఖాకీలతో తోపులాట, టెన్షన్!
- సబితమ్మతో పోలీసుల తీరు.. గులాబీ పార్టీలో గరం గరం!
- అసెంబ్లీ సెషన్ షురూ.. బయట బీఆర్ఎస్ బీభత్సం, లోపల పొలిటికల్ ఫైట్!
- కాంగ్రెస్ సర్కార్ పై గులాబీ ఫైర్.. 1000 రోజుల పాలనపై రచ్చ!
- గులాబీ వర్సెస్ హస్తం.. అసెంబ్లీ దగ్గరే అగ్గి రాజేసిన రాజకీయాలు!........

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే పాలిటిక్స్ ఫుల్ హీట్ ఎక్కినయ్. కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలనను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు నల్ల టీషర్టులతో అసెంబ్లీ ముట్టడికి దిగడంతో అసెంబ్లీ పరిసరాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. "కాంగ్రెస్ ఫెయిల్డ్.. 1000 డేస్ ఫెయిల్యూర్" అంటూ నినాదాలతో గులాబీ నేతలు హంగామా చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అసెంబ్లీ రచ్చ రంబోలా..

## గులాబీ దండు దుమ్మురేపింది!

## సభ మొదలైన రోజే సీన్ హీటు..



**నల్ల టీషర్ట్ లతో.. గులాబీ దండు..పోలీసులతో పంచాయితీ!**

బీఆర్ఎస్ నేతలను అసెంబ్లీ లోపలికి అనుమతించక పోవడంపై పరిస్థితి మరింత సీరియస్ అయింది. నిరసనలో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పోలీసుల వ్యవహారంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె జుట్టు లాగారంటూ గులాబీ పార్టీ నేతలు ఆరోపణలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

**ఇటు బీజేపీ కూడా ఫైర్!**

మరోవైపు విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ బీజేపీ నేతలు కూడా అసెంబ్లీ వద్ద నిరసనకు దిగారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**సర్కార్ వర్సెస్ ప్రతిపక్షం..సభ మొదలైన రోజే సీన్ సీరియస్!**

ప్రతిపక్షాలు బయట ధర్నాలు, ఆందోళనలు చేయడం కంటే అసెంబ్లీలోనే ప్రజా సమస్యలను చర్చకు తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ మాత్రం ఎన్నికల హామీలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేసింది.

**పోలీసుల తీరుపై హైకోర్టు సీరియస్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అడ్డుకోవడంపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తెలంగాణ హైకోర్టు.. ఎమ్మెల్యేలు సభకు హాజరుకాకుండా అడ్డుకోవద్దని డీజీపీని ఆదేశించింది. దీంతో అసెంబ్లీ చుట్టూ జరిగిన రచ్చకు మరింత పొలిటికల్ వెయిట్ వచ్చింది.మొత్తానికి..అసెంబ్లీ సెషన్ మొదటి రోజే గులాబీ వర్సెస్ హస్తం ఫైట్ మస్త్ హీట్ ఎక్కింది. బయట నిరసనలు.. పోలీసులతో తోపులాటలు.. లోపల మాటల తూటాలు.. మొత్తంగా తెలంగాణ పాలిటిక్స్‌లో "అసెంబ్లీ సాక్షిగా అసలు సమరం షురూ" అయినట్టయింది.

( అసెంబ్లీకి సంబంధించిన వార్తలు మరిన్ని 2వ పేజీలో)




## ఓటర్లకు గుడ్ న్యూస్.. సర్ డెడ్‌లైన్ పొడిగింపు!

**ఓటు ఉందా..? చెక్ చేస్కో భాయ్.. అక్టోబర్ 7 దాకా ఛాన్స్!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:**

తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ షెడ్యూల్‌ను ఈసీ మరోసారి సవరించింది. ఓటర్ల నమోదు, క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలుకు గడువును అక్టోబర్ 7 వరకు పొడిగించింది. దాఖలైన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను నవంబర్ 5లోపు పూర్తి చేయనున్నారు. అనంతరం తుది ఓటర్ల జాబితాను నవంబర్ 9న పబ్లిష్ చేయనున్నారు.

అర్హత ఉన్న ప్రతి ఓటర్ ఈ ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలు చెక్ చేసుకోవాలని ఎన్నికల సంఘం కోరింది.

ఓటు మిస్సైతే లఫ్డా తప్పద్.. టైమ్ ఉండగానే జాబితాలో పేరు ఉందో లేదో చూస్కోండి భాయ్..

## గేటు దగ్గర గరం గరం లఫ్డా.. ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే: ఎర్రబోలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 7:**



అసెంబ్లీ ఓపెనింగ్ డేనే తెలంగాణ పాలిటిక్స్‌లో గరం గరం సీన్ నడిచింది. అమరవీరుల స్థూపం నుంచి అసెంబ్లీకి బయల్దేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను గేటు దగ్గర పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబోలు నరసింహారెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్ష నేతలపై పోలీసుల దౌర్జన్యం దారుణమని, తోపులాటలో పలువురికి గాయాలయ్యాయని ఆరోపించారు. కేటీఆర్‌కు కూడా గాయాలయ్యాయని తెలిపారు. "ప్రశ్నలకు ఆన్సర్ ఇవ్వకుండా పోలీస్ పవర్‌తో అడ్డుకోవడం ప్రజాస్వామ్యం కాదు.. అధికారం పర్మనెంట్ కాదు, ప్రజల తీర్పే ఫైనల్" అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. ప్రతిపక్ష గొంతు నొక్కే పాలిటిక్స్ మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## గణపతి బప్పా.. మొక్కలకూ జై బప్పా!

**విత్తన గణపతితో గ్రీన్ మెసేజ్.. అంబర్‌పేటలో హరితసేన సందడి!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 7:**



అంబర్‌పేటలో గ్రీన్ ఇండియా చాలెంజ్, హరితసేన ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం జోరుగా సాగింది. ఈ సందర్భంగా డీసీపీ రక్షిత కృష్ణమూర్తికి విత్తన గణపతి అందజేశారు. మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తూ.. ప్రతి ఇంటా గణేశుడి ప్రతిరూపంగా లక్షలాది మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. అంబర్‌పేట నియోజకవర్గ హరితసేన అధ్యక్షుడు నిరంజన్ పూలే, గోల్నాక కడివిజన్ అధ్యక్షుడు ఏ. సురేష్‌గౌడ్, నల్లకుంట డివిజన్‌కు చెందిన పాటూరి స్వప్న, డి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి ఓట్ల లఫ్డా.. జాగ్రత్త భాయ్!

**2029లో మోదీకి చెక్ పెట్టే ఓట్లే టార్గెట్టా.. సీఎం రేవంత్ ఫైర్!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:**



తెలంగాణలో కోటి ఓట్లు తొలగించే కుట్ర నడుస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం రవీంద్రభారతిలో సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతూ.. బీజేపీ వ్యతిరేకులను గుర్తించి ఓట్లు తొలగించేందుకు ప్రత్యేక ఏజెన్సీలు పనిచేస్తున్నాయని ఆరోపించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీ వ్యతిరేక ఓట్లను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. తన నియోజకవర్గం కొడంగల్‌లోనే 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. పేదలు, గిరిజనుల ఓట్లను కూడా తొలగించే కుట్ర జరుగుతోందన్నారు. ఓట్ల తొలగింపుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా సెక్యులర్ శక్తులు ఏకం కావాల్సిన టైమ్ వచ్చిందని సీఎం అన్నారు.

## గేటు దగ్గర లఫ్డా.. గాంధీ భవన్‌లో గరం!

**తాతా మధు కామెంట్స్‌తో కాంగ్రెస్‌లో ఫైర్.. యాక్షన్‌కు డిమాండ్!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:**



అసెంబ్లీ గేటు దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళనతో తెలంగాణ పాలిటిక్స్ ఒక్కసారిగా గరం గరం అయ్యాయి. దీనికి తోడు స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలతో సీన్ మరింత సీరియస్ అయ్యింది. సీఎం రేవంత్‌రెడ్డి తన ఛాంబర్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసర భేటీ నిర్వహించారు. ఆందోళనలో బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యల వీడియో ఫుటేజ్‌ను పరిశీలించి అధికారులను ఆరా తీశారు. దళిత స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడిన తాతా మధుతో పాటు బాధ్యులైన బీఆర్ఎస్ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చట్టపరమైన కేసులు పెట్టి, సభ నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. దీంతో అసెంబ్లీ పాలిటిక్స్‌లో హీట్ మరింత పెరిగింది.

## రేషన్ కార్డు కాదు.. స్మార్ట్ కార్డు భాయ్!

**అంబర్‌పేటలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ షురూ**


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 7**



: అంబర్‌పేట సర్కిల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జోరుగా షురూ అయ్యింది. సోమవారం మహారాణా ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సర్కిల్ ఏఎస్‌వో దీప్తి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్డులు తీసుకోని లబ్ధిదారుల కోసం సర్కిల్ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులు అందుబాటులో ఉంచామని తెలిపారు. లబ్ధిదారులు ఆఫీసుకు వచ్చి తమ కార్డులు తీసుకెళ్లాలని సూచించారు.

# మార్కెట్‌కు మళ్లీ మైనస్ మంట..

## సెన్సెక్స్ డౌన్.. నిఫ్టీకి 23,800 టెన్షన్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**

దేశీ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో క్లోజ్ అయ్యాయి. ఇంటర్నేషనల్ టెన్షన్స్, క్రూడ్ ఆయిల్ రేట్ల ఊగిసలాట, వడ్డీ రేట్లు పెరిగే ఛాన్స్‌పై ఇన్వెస్టర్లలో టెన్షన్ పెరిగింది. దీంతో ఐటీ, మెటల్, ప్రభుత్వ బ్యాంకుల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. సెన్సెక్స్ 382.62 పాయింట్లు పడిపోయి 76,132.81 వద్ద, నిఫ్టీ 118.55 పాయింట్లు నష్టపోయి 23,779.15 వద్ద సెటిలైంది. నిఫ్టీకి 23,800 కీలక నిరోధంగా మారే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,750--23,700 స్థాయిలు తక్షణ సపోర్ట్‌గా ఉన్నాయి. ఇవి కూడా బ్రేక్ అయితే నిఫ్టీ 23,600 వరకు జారే ఛాన్స్ ఉందని అంచనా. ఫార్మా, హెల్త్‌కేర్ మాత్రం కాస్త ఊరటనిచ్చాయి.



# ఒక్క అక్టోబర్ 7 కాదు.. నాలుగు వైపులా ఫైర్!

## ఇజ్రాయెల్ చుట్టూ యుద్ధ మేఘాలు.. టెన్షన్ పీక్స్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**

ఇజ్రాయెల్‌కు ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైంది. గాజాలో హమాస్, ఉత్తరాన లెబనాన్‌లో హిజ్బుల్లా, యెమెన్‌లో హౌతీలు, ఇరాక్‌లో ఇరాన్ అనుకూల సాయుధ గ్రూపులు ఒకేసారి కదిలితే పరిస్థితి దారుణంగా మారే ఛాన్స్ ఉందన్న ఆందోళనలు పెరుగుతున్నాయి. అక్టోబర్ 7న ఒక్క దిశ నుంచి జరిగిన దాడే ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. మరి నాలుగు వైపుల నుంచి ఒకేసారి ముప్పు వస్తే? ఇదే ఇప్పుడు ఇజ్రాయెల్‌ను కలవరపెడుతున్న ప్రశ్న. ఇరాన్ కుద్స్ ఫోర్స్ అధికారులు మిత్ర గ్రూపులతో సమన్వయం చేస్తున్నారన్న నివేదికలు మరింత టెన్షన్ పెంచుతున్నాయి. మరోవైపు అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిలో పరిణామాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్ల ముప్పుతో ఇజ్రాయెల్ ప్రతి కదలికను నిశితంగా గమనిస్తోంది.

# బర్తరఫ్ చేస్తరా? భయపడేది లేదు!

### స్పీకర్‌పై నేనేం అనలేదు: తాతా మధు కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేల డిమాండ్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. స్పీకర్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై తాను ఎలాంటి అనుచిత కామెంట్లు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. స్పీకర్ స్థానమంటే తనకు అపారమైన గౌరవమన్నారు. అసెంబ్లీ గేటు దగ్గర బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. తన ప్యాంటు లాగి, గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసుల తీరుపైనే ఆగ్రహం వ్యక్తం చేశానన్నారు. తన మాటలను స్పీకర్‌కు ఆపాదించి కాంగ్రెస్ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించే దమ్ములేకే తప్పుడు ఆరోపణలకు తెరతీశారని విమర్శించారు. కాంగ్రెస్ డిమాండ్లకు తాను భయపడేది లేదని తేల్చిచెప్పారు.

# బ్లాక్ టీషర్ట్‌కే ఇంత బీభత్సమా?

### అసెంబ్లీ కాదు.. కౌరవ సభ: హరీశ్‌రావు ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేళ బీఆర్ఎస్ నేతలపై పోలీసుల తీరును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే రేవంత్ సర్కార్ అణచివేతకు దిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు నిరసన టీషర్టులతో పార్లమెంట్‌కు వెళ్తే తప్పులేనప్పుడు.. తాము నల్ల టీషర్టులతో వస్తే తప్పేంటని ప్రశ్నించారు. హామీల అమలును అడగడం నేరమా? నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షానికి లేదా? అంటూ నిలదీశారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఇదొక చీకటి రోజని, సభ కౌరవ సభగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలపై పోలీసుల దాడులు, అరెస్టులకు సీఎం రేవంత్‌రెడ్డి భవిష్యత్‌లో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులపై దాడులను తీవ్రంగా ఖండించారు.

# స్పీకర్‌కు అవమానం.. సభలో కన్నీళ్లు.!

### తాతా మధు కామెంట్లతో అసెంబ్లీలో గరం గరం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:**



తెలంగాణ అసెంబ్లీలో సోమవారం అనూహ్య సీన్ కనిపించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సభలో చర్చ జరిగింది. ఈ క్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి గురై ఛైర్‌లోనే కంటతడి పెట్టారు. తాతా మధు వ్యాఖ్యలను సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. సభాపతిని అవమానించడం సభ్య సమాజాన్నే అవమానించినట్టేనని అన్నారు. తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సీతక్క సైతం ఆవేదన వ్యక్తం చేస్తూ, తాతా మధును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అసెంబ్లీలో కొద్దిసేపు ఉద్విగ్న వాతావరణం నెలకొంది.

# దళిత స్పీకర్‌ను దూషిస్తరా?

### తాతా మధుపై సత్యం సీరియస్ ఫైర్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**

స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతను బీఆర్ఎస్ నాయకులు అవమానించారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మండిపడ్డారు. ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ అహంకారానికి, దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి కనీస గౌరవం ఇవ్వకపోవడం దారుణమని ఫైర్ అయ్యారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. తాతా మధును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. మంత్రి సీతక్క సైతం ఘాటుగా స్పందించారు. తాతా మధు సభ్యత్వం రద్దు చేయడంతో పాటు బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఇస్రోకు తాళం లేదు.. ప్రైవేటుకు దారి మాత్రమే!

### ప్రైవేటీకరణపై ఇస్రో చీఫ్ నారాయణన్ క్లారిటీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



ఇస్రోను ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని సంస్థ చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ స్పష్టం చేశారు. బెంగళూరు స్పేస్ ఎక్స్‌పోలో మాట్లాడిన ఆయన.. ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యం పెరగడం అంటే ఇస్రో పాత్ర తగ్గిపోవడం కాదన్నారు. అంతరిక్ష రంగ సంస్కరణలు ఆరేళ్ల క్రితమే మొదలయ్యాయని, దేశ స్పేస్ ఎకానమీని విస్తరించడమే వాటి అసలు మక్సద్ అని చెప్పారు. రాకెట్ల తయారీలో ఇప్పటికే దాదాపు 450 భారతీయ పరిశ్రమలు ఇస్రోతో కలిసి పనిచేస్తున్నాయని వెల్లడించారు. ప్రయోగ వాహనాల అవసరాలను తీర్చేందుకు భారీ పారిశ్రామిక వ్యవస్థ అవసరమన్నారు. ఇస్రోలోని 20 వేల మంది ఉద్యోగుల ఆందోళనలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ భాగస్వామ్యంపై ఉద్యోగులు టెన్షన్ పడాల్సిన అవసరం లేదని నారాయణన్ భరోసా ఇచ్చారు.

# తాతా మధును డిస్మిస్ చేయాలె!

### స్పీకర్‌ను అవమానిస్తే ఊరుకునేది లేదు: రేవంత్ ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి గరం అయ్యారు. తాతా మధును వెంటనే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ కామెంట్లపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పదవికి ఎంతో గౌరవం ఉందని, సభాపతిని గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని రేవంత్ స్పష్టం చేశారు. స్పీకర్‌ను అవమానించడం ఒక్కరికి జరిగిన అవమానం కాదని, మొత్తం ప్రజాప్రతినిధుల గౌరవానికి సంబంధించిన అంశమన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ నేతలను ఉసిగొల్పి పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే చేతగానితనంగా భావించొద్దని హెచ్చరించారు. బీఏసీలో నిర్ణయం తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని స్పష్టం చేశారు.

# ఖాకీలకు పవర్ కాదు.. పబ్లిక్‌కు ప్రొటెక్షన్!

### పార్టీ ఏదైనా.. నేరం చేస్తే యాక్షన్: సీఎం విజయ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



తమిళనాడు అసెంబ్లీ సమావేశాలు సోమవారం వాడివేడిగా షురూ అయ్యాయి. వరుస హత్యలు, రాష్ట్రంలో శాంతిభద్రతలపై చర్చించాలంటూ డీఎంకే సభ్యులు నినాదాలతో హంగామా చేశారు. దీనిపై సీఎం సి. జోసెఫ్ విజయ్ స్పందిస్తూ పోలీసుల పనితీరుపై క్లారిటీ ఇచ్చారు. పోలీసులు ప్రత్యేక పవర్ సెంటర్‌గా మారొద్దని, ప్రజలకు రక్షకులుగా ఉండాలని స్పష్టం చేశారు. చట్టం అందరికీ సమానమేనని, నేరస్థుడు ఏ పార్టీకి చెందినవాడైనా యాక్షన్ తప్పదన్నారు. పోలీసులు మంచి చేసేవారికి దోస్త్‌గా, చెడు చేసేవారికి శత్రువుగా ఉండాలని చెప్పారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ఖాకీల అసలు డ్యూటీ అని తేల్చిచెప్పారు. డ్రగ్స్, నేరాల నియంత్రణపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

# 22ఏ భూముల పేరుతో దందా..

### మంత్రి హస్తముందంటూ మహేశ్వర్‌రెడ్డి బాంబ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



రాష్ట్రంలో 22ఏ నిషిద్ధ భూముల పేరుతో భారీ భూదందా నడుస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ దందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హస్తముందని, అక్రమాలతో వేల కోట్లు వెనకేస్తున్నారని ఆరోపించారు. గన్‌పార్క్ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి నిరసన చేపట్టిన ఆయన.. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా కనిపించట్లేదని, సీఎం రేవంత్‌రెడ్డి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 22ఏ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. పొంగులేటిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ధరణి, భూభారతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, పోలీస్ నోటిఫికేషన్లపై అసెంబ్లీలో సర్కార్‌ను నిలదీస్తామని హెచ్చరించారు.

# ట్రంప్ హెయిర్‌కు కొత్త టచ్..

### బ్లాండ్ పోయి బ్రూనెట్ వచ్చేసిందే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7**



:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త హెయిర్ లుక్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఎప్పుడూ గోల్డెన్-బ్లాండ్ జుట్టుతో కనిపించే ట్రంప్.. తాజాగా దాదాపు బ్రౌన్, నల్లగా కనిపించే హెయిర్‌తో దర్శనమిచ్చారు. సెప్టెంబర్ 4న న్యూజెర్సీలోని మోరిస్‌టౌన్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్‌ఫోర్స్ వన్ నుంచి దిగుతున్న సమయంలో తీసిన ఫొటోల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. 80 ఏళ్ల ట్రంప్ కొత్త లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు, జోకులతో సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నారు. ఇటీవలే తాను విగ్ పెట్టుకోనని ట్రంప్ చెప్పడంతో హెయిర్ కలర్‌పై చర్చ మరింత ముదిరింది. అసలు ఈ కొత్త లుక్ వెనుక ముచ్చట ఏంటో అంటూ నెటిజన్లు సరదాగా ఆరా తీస్తున్నారు.

# ఫ్రాన్స్‌తో దోస్తీ.. మరింత దిల్‌సే!

### భారత్--ఫ్రాన్స్ బంధం కొత్త లెవల్‌కు: మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7**:భారత్--ఫ్రాన్స్ దోస్తీ మరింత బలోపేతం అవుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పారిస్‌లో నిర్మించిన స్వామినారాయణ ఆలయ ప్రారంభోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న ఆయన.. ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం, సాంస్కృతిక బంధాల ప్రాధాన్యతను వివరించారు. ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రమే కాదని, 'వసుధైవ కుటుంబకం' తత్వానికి, ప్రపంచ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి భారత్--ఫ్రాన్స్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్తున్నామని మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ సాంస్కృతిక, రాజకీయ అనుబంధమే బంధానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భాగస్వామ్యం మరింత విస్తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# బిగ్‌బాస్ హోస్టుల దమ్‌దార్ దరఖాస్తు.. సల్మాన్‌దే టాప్ !




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7:**

బిగ్‌బాస్ కొత్త సీజన్ సెప్టెంబర్ 6న ఏకంగా ఆరు భాషల్లో గ్రాండ్‌గా షురూ కావడంతో బుల్లితెరపై మస్త్ హంగామా మొదలైంది. ఇదిలా ఉంటే వివిధ భాషల హోస్టుల రెమ్యునరేషన్‌పై సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తోంది. టాక్ ప్రకారం.. తెలుగు బిగ్‌బాస్‌కు కింగ్ నాగార్జున రూ.35--40 కోట్లు తీసుకుంటున్నారట. తమిళంలో విజయ్ సేతుపతి రూ.75--80 కోట్లు, మలయాళంలో మోహన్‌లాల్ రూ.30 కోట్లు, కన్నడలో కిచ్చా సుదీప్ సుమారు రూ.20 కోట్లు అందుకుంటున్నారని ప్రచారం. కానీ అందరి కంటే బాలీవుడ్ భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్ ఏకంగా రూ.125 కోట్లతో టాప్‌లో ఉన్నారట. సౌరవ్ గంగూలీకి నాలుగేళ్ల డీల్‌లో రూ.125 కోట్ల టాక్ వినిపిస్తోంది. నిజమెంతో తెలియకపోయినా ఈ పోస్టులు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## వెంకీకి ఎన్టీఆర్ వాయిస్.. ‘ఆదర్శ కుటుంబం’కు మాస్ హైప్!





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7**

: విక్టరీ వెంకటేష్--త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘ఆదర్శ కుటుంబం’పై క్రేజ్ మస్త్‌గా ఉంది. అక్టోబర్ 2న థియేటర్లలో దింపేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు టాక్. ఈ సినిమాలో వెంకీ పాత్ర ఫ్లాష్‌బ్యాక్‌తో పాటు కీలక కాన్ఫ్లిక్ట్‌ను మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ద్వారా చెప్పించనున్నారనే వార్త ఫిలింనగర్‌లో వైరల్ అవుతోంది. ‘లెనిన్’లో ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ వర్కౌట్ కావడంతో ఇదే సెంటిమెంట్‌ను ఇక్కడా అప్లై చేస్తున్నారట. వాయిస్ నిజమైతే సినిమాపై అంచనాలు ఇంకాస్త ఆకాశానికే!

# వారణాసి రేంజ్ మైండ్‌బ్లాక్..

### అంటార్కిటికా నుంచి త్రేతాయుగం దాకా!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7:**

సూపర్‌స్టార్ మహేష్ బాబు--దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘వారణాసి’పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా రాజమౌళి చేసిన కామెంట్స్‌తో మూవీ రేంజ్‌పై మరింత హైప్ పెరిగింది. తన కెరీర్‌లోనే ఇదే అత్యంత భారీ, ప్రతిష్టాత్మకమైన సినిమా అని జక్కన్న చెప్పడంతో ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. కథ అంటార్కిటికా మంచు కొండల నుంచి ఆఫ్రికా అడవుల మీదుగా త్రేతాయుగంలోని శ్రీరాముడి కాలానికి ప్రయాణిస్తుందని ఆయన తెలిపారు. భారీ విజువల్స్‌తో పాటు తండ్రి--కొడుకుల మధ్య బలమైన ఎమోషనల్ బాండింగ్ కథకు అసలైన మూలమని వెల్లడించారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీపై ఇప్పుడు క్రేజ్ డబుల్ అయింది.

## పెళ్లైన ఆరు నెలలకే దారుణం.. ఫ్రిజ్‌లో భార్య తల!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**



అస్సాంలోని గౌహతిలో దారుణ హత్య కలకలం రేపింది. ఆరు నెలల క్రితమే పెళ్లైన 25 ఏళ్ల రియా తలుక్దార్ గోస్వామి అనుమానాస్పదంగా హత్యకు గురైంది. హతీగావ్‌లోని ఆమె ఇంట్లో కుళ్లిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించగా.. తలను ప్లాస్టిక్ సంచిలో చుట్టి ఫ్రిజ్‌లో దాచినట్లు వెల్లడైంది. వేళ్లు కోసిన ఆనవాళ్లు, రక్తపు మరకలు, పదునైన ఆయుధం కూడా లభించినట్లు సమాచారం. భర్త రామానుజన్ గోస్వామిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన తర్వాత అతడే పోలీసుల ఎదుట లొంగిపోవడంతో అరెస్టు చేసి విచారిస్తున్నారు. హత్యకు కారణం, దంపతుల మధ్య విభేదాలపై దర్యాప్తు సాగుతోంది. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు రావాల్సి ఉంది.

## చనిపోయాడనుకున్న కొడుకు.. జైల్లో సజీవంగా ప్రత్యక్షం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7:**




పంజాబ్‌లో ఓ కుటుంబానికి మైండ్‌బ్లాక్ అయ్యే ట్విస్ట్ ఎదురైంది. కపుర్తలాకు చెందిన రవి కుమార్ ఆగస్టు 5న ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయాడు. కుటుంబం మిస్సింగ్ కేసు పెట్టగా.. పోలీసులు కాలిపోయిన ఓ మృతదేహాన్ని గుర్తించారు. ఫొటోలు చూసిన కుటుంబసభ్యులు అది రవిదేనని భావించి ఆగస్టు 13న అంత్యక్రియలు కూడా చేసేశారు. కట్ చేస్తే.. సెప్టెంబర్ 2న కపుర్తలా సెంట్రల్ జైలు నుంచి ఫోన్! రవి కుమార్ జైల్లో ఉన్నాడని సమాచారం. వెంటనే వెళ్లి చూసిన కుటుంబానికి కొడుకు సజీవంగా కనిపించడంతో ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. అయితే ఇప్పుడు అసలు సవాల్ షురూ.. అంత్యక్రియలు చేసింది ఎవరికీ? ఆ కాలిపోయిన మృతదేహం ఎవరిది? మృతదేహం గుర్తింపులో ఎలా పొరపాటు జరిగిందనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## 36 వేల అడుగుల ఎత్తులో ఆయిల్ లీక్ టెన్షన్!

**ఒక్క ఇంజిన్‌తో కొచ్చికి సేఫ్ ల్యాండింగ్**




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7**

:ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోయింగ్ 737 విమానానికి గాల్లోనే టెక్నికల్ ప్రాబ్లమ్ వచ్చింది. కొచ్చి నుంచి అబుదాబికి బయల్దేరిన ×శ 415 ఫ్లైట్ టేకాఫ్ అయిన 50 నిమిషాల తర్వాత, 36 వేల అడుగుల ఎత్తులో ఇంజిన్-1 ఆయిల్ లెవల్ వేగంగా పడిపోతున్నట్లు పైలట్లు గుర్తించారు. పరిస్థితిని అంచనా వేసి అబుదాబి జర్నీని క్యాన్సిల్ చేసి కొచ్చికి రిటర్న్ అయ్యారు. తిరుగు ప్రయాణంలో ఆయిల్ ప్రెషర్ రెడ్ జోన్‌కు చేరడంతో ఇంజిన్-1ను షట్‌డౌన్ చేశారు. దీంతో బోయింగ్ 737 ఒక్క ఇంజిన్‌తోనే కొచ్చికి చేరింది. పైలట్ల సమయస్ఫూర్తి, సేఫ్టీ ప్రొసీజర్లతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ప్రయాణికులు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. ఇంజిన్‌లో ఆయిల్ ఎందుకు తగ్గిందన్న దానిపై అధికారిక దర్యాప్తు కొనసాగుతోంది.




# లేస్‌లో నియా శర్మ.. లుక్‌తో మైండ్‌బ్లాక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7:**

టీవీ తార నియా శర్మ మరోసారి నెట్టింట రచ్చ లేపింది. లేత పసుపు రంగు లేస్ కార్సెట్ టాప్, రఫుల్డ్ స్కర్ట్‌లో ఫుల్ గ్లామర్‌గా కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. సింపుల్ లుక్‌కే స్టైలిష్ టచ్ ఇచ్చి, తన కాన్ఫిడెన్స్‌తో అదరగొట్టింది. ఈ సొగసైన అవుట్‌ఫిట్‌లో నియా అందరి అటెన్షన్ తనవైపే తిప్పుకుంది. ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.





# రంభలా రాశి సింగ్.. నీలి చీరలో అదుర్స్ !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: అచ్చం దేవకన్య రంభలా రాశి సింగ్ తన ట్రెడిషనల్ లుక్‌తో అదరగొట్టింది. నీలిరంగు చీరలో మెరిసిపోతూ.. భారీ గోల్డ్ ఆభరణాలు, మాంగ్ టిక్కాతో ఫుల్ రాయల్ లుక్ ఇచ్చింది. ఆమె ఇంటెన్స్ చూపులు, సొగసైన అందం ఫొటోలకు మరింత జల్వా తెచ్చాయి. ఈ పిక్స్ చూసిన ఫ్యాన్స్ ‘అరే వాహ్.. రంభ దిగొచ్చిందా ఏంది!’ అంటూ ఫిదా అవుతున్నారు.

# నల్లటి స్విమ్‌సూట్‌లో ఆకాంక్ష.. ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్కు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7**

:నల్లటి కట్-అవుట్ స్విమ్‌సూట్‌లో ఆకాంక్ష పూరి తన గ్లామర్‌తో అదరగొట్టింది. దానికి జోడించిన పారదర్శక క్రోచెట్ స్కర్ట్‌తో స్టైలిష్ లుక్‌లో మెరిసిపోయింది. స్టేట్‌మెంట్ నెక్‌పీస్‌తో మరింత సొగసు యాడ్ చేయగా.. ఎర్ర పీత ఆకారంలోని క్యూట్ బ్యాగ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఆకాంక్ష ఇచ్చిన ఈ ఫోజులు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ‘వావ్.. ఏం లుక్ గురూ అంటూ కామెంట్లతో హంగామా చేస్తున్నారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396